www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

గురువారం 03, అక్టోబర్ 2024 పేజీలు: 04

## తరతరాలకు స్ఫూర్తి ప్రదాత గాంధీ

• నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్



4 లో

# ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు

• ఆటపాటలతో సందడి చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి











తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-అక్టోబర్ 02:

తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.మండలంలోని మాటేడులో బతుకమ్మ విగ్రహాన్ని బతుకమ్మ ఘాట్‌ని ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలోని పెద్ద చెరువు ప్రాంగణంలో బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బతుకమ్మ పండు గ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అని తెలిపారు. తెలంగాణ సంస్కృతి, ఆడ బిడ్డల ఆత్మగౌరవానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు.ప్రజల జీవనంలో భాగమైన బతుకమ్మ పండుగ ఖండాంతరా లకు విస్తరించి తెలంగాణ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిందన్నారు.

మిగతా 2లో..





# ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు





(మొదటిపేజీ తరువాయి..)

ఎంగిలిపూల బతుకమ్మ నుంచి సద్దుల బతుకమ్మ వరకు తొమ్మిది రోజులు మహిళలు ఆనందోత్సాహాలతో పండుగలు జరుపుకోవాలని కోరారు.మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలు మహిళలను దృష్టిలో ఉంచుకొని అమలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్, కౌన్సిలర్లు తూనం రోజా ప్రభుదాస్, నర్సుటి గజానంద్,భూసాని రాము, శ్రీనివాసరావు,కొలుపుల శంకర్, దొంగరి రేవతి శంకర్,బిజ్జాల మాధవి అనిల్, కర్నే నాగజ్యోతి నాగరాజు,కాంగ్రెస్ నాయకులు శ్రావణ్ కుమార్, నరేందర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, అచ్చిరెడ్డి, వరప్రసాద్, వెంకటాచారి, మనోహర్, ముద్దసాని సురేష్, వల్లపు శోభ యాకయ్య, చిదిరాల రవి, వెలుగు మహేశ్వరి, అనిత, నల్లమాస మహేష్, సురేందర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ..**

ఆడపడుచులు అందరూ సంబరంగా జరుపుకునే వేడుక బతకమ్మ పకృతిని ఆరాధిస్తూ అనుబంధాలను గుర్తుచేస్తూ సాగే పూల ఉత్సవం బతకమ్మ.. తెలంగాణ సాంస్కృతి వారసత్వాన్ని చాటి చెప్పే కమనీయా దృశ్యం బతుకమ్మ తెలంగాణకే ప్రత్యేకమై, వితవ్యాప్తంగా గుర్తింపు పొందిన బతుకమ్మ వేడుకలు నేటి నుండి ప్రారంభమయ్యాయి. బతుకమ్మ వేడుకలను తొమ్మిది రోజుల పాటు తెలంగాణ వ్యాప్తంగా అత్యంత ఘనంగా జరుపుకుంటారు. బతుకమ్మ సంబరాలు పిత్ర అమావాస్య నాడు ప్రారంభమై తొమ్మిది రోజుల పాటు సాగుతుంది. ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై ఈ సంబరాలు సద్దుల బతుకమ్మతో ముగుస్తాయి. ఈ తొమ్మిది రోజుల పాటు మహిళలు పకృతిలో దొరికే రకరకాల పూలతో బతుకమ్మలను పేర్చి ఆడి పాడి అత్యంత భక్తి శ్రద్ధలతో గౌరీ దేవిని పూజించి,అందరూ సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని కోరుకుంటారు. భాద్రపద అమావాస్య అయినా పిత్ర అమావాస్య నాడు ఎంగిలి పూల బతుకమ్మతో పండుగ తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మ నాడు మహిళలు చక్కగా ముస్తాబై గునుగు తంగేడు బంతి పూలు చామంతి పూలు కట్ల మొల్ల సీత జడలు రుద్రక్ష మందార పారిజాతం కమలం తామర గన్నేరు వంటి రకరకాల పూలతో బతుకమ్మలు పేర్చి తెలంగాణ సాంస్కృతి ప్రతిబింబించెల పాటలు పాడుతూ ఎంగిలి పూల బతుకమ్మతో స్వాగతం పలుకుతారు.

తెలంగాణ గ్రామీణ జీవన విధానాన్ని ప్రతిబింబించేలా జానపద గీతాలతో బతుకమ్మ పండుగను జరుపుకోవడం విశేషం.. ఎంగిలిపూల బతుకమ్మగా మొదటి రోజు ఉదయం తెలంగాణల రాష్ట్రంలోనే మహిళలందరూ అత్యంత భక్తిశ్రద్ధలతో బతుకమ్మను పేర్చి పూజిస్తారు.. తొలిరోజు అమ్మవారికి నైవేద్యంగా పెసరపప్పు నువ్వులు,చెక్కర బెల్లంకల్పి ప్రసాదం తయారు చేస్తారు. ఇంట్లో ముందుగా బతుకమ్మను పూజిస్తారు.. సాయంత్రం చెరువు దగ్గర మహిళలంతా గుమ్మికూడి సమిష్టిగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు జరుపుకుంటారు... బతుకమ్మ తయారు కోసం ఒక రోజు ముందే వివిధ రకాల పూలను సేకరించి అలా నిద్ర చేసిన పూలతో బతుకమ్మ పేర్చడం వల్ల ఎంగిలిపూల బతుకమ్మ పిలుస్తారు అని పెద్దలు చెప్తారు.. కొన్ని ప్రాంతాలలో తిన్న తర్వాత బతుకమ్మ పేరుస్తారు..కాబట్టి ఎంగిలిపూల బతుకమ్మ అని పేరు వచ్చినట్టుగా చెప్తారు.. ఏది ఏమైనా బతుకమ్మ ఓ కమనీయం పూల సంబరం తెలంగాణకే తలమానికమైన వైభవం.





## మర్పల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన వికారాబాద్ ఎస్పీ..

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి, (స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి)-అక్టోబర్ 2:**

వికారాబాద్ జిల్లాలోని మర్పల్లి పోలీస్ స్టేషన్‌ను వికారాబాద్ పోలీసులు, ఎస్పి కె.నారాయణ రెడ్డి తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించినారు. అనంతరం ఎస్‌పి మాట్లాడుతూ సమాజంలో పెరిగిపోతున్న సైబర్ నేరాల పట్ల ఆర్థిక నేరాలు పట్ల పోలీసు శాఖ అప్రమత్తంగా ఉండాలని ప్రజలను చైతన్యవంతులను చేయాలని ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని మర్పల్లి పోలీసు సిబ్బందికి సూచనలు ఇచ్చినాడు. ఇట్టి కార్యక్రమంలో వికారాబాద్ డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి, మోమిన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ నవీన్ కుమార్, మర్పల్లి ఎస్ఐ సురేష్, ఏఎస్ఐలు మర్పల్లి పోలీస్ స్టేషన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




## గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన చాంబర్ ఆఫ్ కామర్స్ ఆర్యవైశ్య ప్రతినిదులు

**తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-అక్టోబర్ 02:**

గాంధీజీ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు మచ్చ సురేష్ అధ్యక్షతన ఆర్యవైశ్య ప్రతినిధులతో కలిసి పట్టణ కేంద్రంలోని గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శాంతి సౌభ్రా తృత్వాలను కోరుకుంటూ అహింస మార్గాన్ని ఎంచుకొని స్వతంత్ర ఉద్యమ పోరాటంలో స్వతం త్ర ఆశయ సాధనలో క్రియాశీల పాత్ర పోషించిన గాంధీజీ పోరాట ప్రతిభ వైశ్య కులానికే వన్నె తెచ్చిందని వారి సేవలు మరువలేనివని కొనియా డారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాన కార్యదర్శి బోనగిరి శంకర్ కోశాధికారి చిదిరాల శ్రీనివాస్ ఉపాధ్యక్షులు బిజ్జాల అశోక్, కూరపాటి సోమయ్య సహాయ కార్యదర్శి చిదురాల రవి, ఇమ్మడి రాంబాబు వనమాల ప్రకాష్ మాజీ అధ్యక్షులు రేవూరి నర్సయ్య దారం ప్రసాద్, సలహా కమిటీ సభ్యులు పెరుమాల చక్రపాణి వదిన పల్లి అనిల్ కుమార్ గుండాల నరసయ్య, రేవూరి వెంకన్న చలువాది సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు రేవూరి శ్రీనివాస్ మిన్న కంటి శ్రీనివాస్, దీకొండ శ్రీనివాస్, చిదురాల నవీన్, బోనగిరి వెంకన్న బిజ్జాల ప్రసాద్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రభుత్వ బడి నుండి డాక్టరేట్ పట్టా దాక ఎదిగిన యువకుడు

**తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్)-అక్టోబర్ 02:**

పేదరికం నుంచి ఉన్నత జీవితంవైపు నడిపింపేది విద్య ఒక్కటే అన్నది అక్షర సత్యం. ఆ సత్యాన్ని నిరూపిస్తూ ఒక యువకుడు మారుమూల గ్రామం నుంచి ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయంలో పిహెచ్డి పట్టా పొందే వరకు ఎదిగాడు. నలుగురికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు. లావుడితండా గ్రామానికి చెందిన లావుడి సురేష్ మొదటినుంచి చదువులపై ఆసక్తి కలిగి ఉండేవాడు. తానున్న పరిస్థితులకు రాజీపడకుండా, ఎక్కడా చదువును నిలుపుదల చెయ్యకుండా ఉన్నత చదువులవైపు అడుగు లు వేశాడు. ఫలితంగా పేరేన్ని కగన్న హైదరా బాద్ విశ్వవి ద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టా అందు కొనే స్థాయికి ఎదిగాడు. స్కూల్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లోని హెల్త్ సైన్సెస్ విభాగంలో ప్రొఫెసర్ బి.ఆర్. శ్యా మన్న ఆధ్వర్యంలో సురేష్ చేసిన పరిశోధనల కృషిని గుర్తించి యూనివర్సిటీ 24వ కాన్వకేషన్ లో తెలం గాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మ చేతులమీదుగా డాక్టరేట్ పట్టాను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా లావుడి సురేష్ మాట్లాడుతూ సామాన్యుల జీవితాల్లో వెలుగులు నింపేది విద్య మాత్రమే అని నా తల్లిదం డ్రులు, గురువులు చేసిన మార్గనిర్దేశం ద్వారానే నేను ఈ స్థాయికి రాగలిగాను. ఆ ప్రయాణంలో నా కుటుం బంతో పాటు, మిత్రులు, శ్రేయోభిలషుల సహాకారాలు మరవనివి అని కృతజ్ఞతపూర్వకంగా తెలియజేశాడు. కుమారుడు ఎదుగుదలపట్ల తల్లిదండ్రులు తారాబాయి, సోమానాయక్ అమితానందాన్ని వ్యక్తపరిచారు. సురేష్ ఎదిగిన తీరు వాళ్ళ ఇంటికే కాకుండా మా గ్రామంలో చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి స్ఫూర్తిగా నిలుస్తుందని లావుడితండా గ్రామపెద్దలు, యువకులు అభినందనలు తెలియజేశారు. సురేష్ ప్రస్తుతం మల్లారెడ్డి విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ సందర్భంగా యాజమాన్యం, తోటి అధ్యాపక బృందం, విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.









# మహాలయ అమావాస్య రోజు అన్నదానం చేస్తే వేల రేట్లు ఫలితం

## కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నేత జంపన ప్రతాప్

**ఫోకస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్-అక్టోబర్ 02:**
మహాలయ అమావాస్య పురస్కరించుకొని న్యూ బోయినపల్లి బాపూజీనగర్ లోని శ్రీ దేవి నల్ల పోచమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమని నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జంపన ప్రతాప్ హాజరై ఆలయంలో అమ్మ వారికి పూజలు చేసి అన్నదానం ప్రారంభించి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ... పీత్రు పక్ష రోజులైనా మహాలయ అమావాస్య రోజున అన్నదానం చేస్తే వెలరెట్లు పుణ్య ఫలం దక్కుతుందన్నారు.

**చిన్న తోకటలోని శ్రీ కట్ట మైసమ్మ ఆలయంలో మహా అన్నదానం..**

న్యూ బోయిన్‌పల్లి చిన్న తోకట లోని శ్రీ కట్ట మైసమ్మ ఆలయంలో జాజుల క్రాంతి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మహా అన్నదానాన్ని నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యంగా బోర్డు మాజీ సభ్యులు పాండు యాదవ్, అరుణ్ యాదవ్, తదితరులు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్నదన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాండు యాదవ్ అరుణ్ యాదవ్ మాట్లాడుతూ... ప్రతి అమావాస్యకు ఒక పూట భోజనం పెడుతున్న జాజుల కుటుంబ సభ్యులను వారు అభినందించారు. ముఖ్య అతిథులుగా హాజరైన వారికి జాజుల క్రాంతి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రకాష్ బంటీయా, అలయ కమిటీ సభ్యులు అజిత్ కళ్యాణ్, ప్రేమ్ ముదిరాజ్, మారుతీ గౌడ్., జహంగీర్, అశోక్, రామారావు, జాజుల విట్టల్ రావు విజయలక్ష్మి, జాజుల క్రాంతి, జాజుల సాయి, నరసింహ, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# టెలికం రెగ్యులేటరీ అథారిటీ పీస్ ఫోరం ట్రస్ట్ హైదరాబాద్ అవగాహన కార్యక్రమం




**ఫోకస్ న్యూస్ ప్రతినిధి, (స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి)-అక్టోబర్ 2:**
ఈరోజు వికారాబాద్ జిల్లా మొమిన్ పేట్ మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టెలికం రేగులేటరీ అథారిటీ వినియోగదారుల అవగాహన కార్యక్రమం పీస్ ఫోరమ్ ట్రస్ట్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి మోమిన్ పెట్ పోలీస్ స్టేషన్అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ పుండరీకం, పీస్ ఫోరమ్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ శ్రీ హాలిగా దయానంద్ మాట్లాడుతూ, నేటి రోజులలో ప్రతి నిమిషానికి ఒక సైబర్ క్రైమ్ జరుగుతుందని దానివల్ల మనం ఎం తో కోల్పోవాల్సి వస్తుందని తెలిపారు. కావు న మన మొబైల్ ఫోన్ లోకి వచ్చిన మెసే జ్లను జాగ్రత్తగా పరిశీలించాలని ఇలాంటి లింకులను ఓపెన్ చేయవద్దని తెలిపారు. పీస్ పోరం ట్రస్ట్ హైదరాబాద్ వారి సీఈవో శ్రీ బండారు అశోక్ వర్ధన్ మాట్లాడుతూ సెల్ఫోన్ టవర్ నిర్మించుకోవడానికి ప్రజలను, వ్యక్తిగతంగా, ఎలాంటి ఎన్ఓసిలను అడగదని వివరించారు. కళా శాల ప్రిన్సిపాల్ శ్రీ బుచ్చిరెడ్డి మాట్లాడారు. బయట ప్రపంచం నేడు మొత్తం నేరమయమై ఉందని కొరియ ర్లో కూడా మనకు సంబంధం లేని విషయాలను మన కు




అంటగడుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమం లో పీస్ ఫోరమ్ ట్రస్ట్ మేనేజర్ శ్రీమతి షాకిర మరియు ఎం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బోయిన్‌పల్లి మల్యాలి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# ఘనంగా ఓనం వేడుకలు

- ముద్దం నరసింహ యాదవ్‌లో సన్మానించిన మలయాళీలు

**ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్ పల్లి కంటోన్మెంట్-అక్టోబర్ 02:**
ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లోని బోయిన్ పల్లి మల్యాలు వెల్ఫేర్ అసోసియేషన్



ఆధ్వర్యంలో ఘనంగా ఓనం వేడుకలను నిర్వహించారు. ఎంఎంఆర్ గార్డెన్ లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మలయాళీలు ఓనం వేడుకలను ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. బోయిన్‌పల్లి మల్యాల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తో పాటు బిఆర్ఎస్ పార్టీ నేతలు కర్రి జంగయ్యలను వారి ఆచారం ప్రకారం ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బోయిన్ పల్లి మల్యాల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బాబు, కాళిదాసు, జాన్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రి జంగయ్య, మన్నే ఉదయ్ యాదవ్, మల్లేష్ యాదవ్, చందు యాదవ్, బుర్రి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.





## మియాపూర్ శ్రీకనకదుర్గ కాళీమాత ఆలయంలో శరన్నవరాత్రోత్సవాలు ప్రారంభం

**నేటి ఫోకస్ న్యూస్, శేరిలింగంపల్లి:**
విజయదశమి సంధర్భంగా మియాపూర్ బస్ బాడి వద్ద శ్రీకనక దుర్గ కాళీ మాత ఆలయం లో ప్రతీ సంవత్సరం కన్నుల పండుగగా నిర్వహించే శరన్నవరాత్రోత్సవాలు 3న ప్రారంభమయ్యి 12తో ముగుస్తాయిని ఆలయ నిర్వాహణ కమిటీ సభ్యులు కాళీమాత ఆలయ పూజారి సందీప్ మహారాజ్ తెలిపారు. ప్రతీ రోజూ దుర్గా మాత, కాళీ మాత అమ్మవార్లకి ఉదయం హెూమం, సా యంత్రం కుంకుమార్చనలతో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహిస్తామని కావున భక్తులు ఈ అమ్మవార్ల సేవలలో పాల్గొని వారి కరుణ,కృపా కటాక్షములు పొందాలని ఈ సందర్భంగా తెలియజేశారు.



## గాంధీ జయంతి సందర్భంగా సాయిరాంనగర్ కాలనీలో స్వచ్ఛ భారత్..

**నేటి ఫోకస్ న్యూస్, శేరిలింగంపల్లి:**
జాతి పిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా సాయిరాం నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. దేశ స్వాతంత్ర్యం కోసం అహింసతో, సత్యాగ్రహ ఉద్యమం చేసి జాతికి స్వేచ్ఛా వాయువులు అందించిన బాపూజీ అనుసరించిన తీరు స్ఫూర్తి దాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయిరాం నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంబిషా, కలిదిండి రోజా, సుజాత, గోపరాజు శ్రీనివాస్ రావు, రఘురాం రెడ్డి, సుజిత్, విజయ్ కుమార్, మల్లికార్జున్ రెడ్డి, పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

# తరతరాలకు స్ఫూర్తి ప్రదాత గాంధీ

- నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్

**నేటి ఫోకస్ న్యూస్, నాచారం:**
మహాత్మా గాంధీ 155 వ జయంతి సందర్భంగా నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ ఆధ్వర్యంలో నాచారంలోని హెచ్ఎంటి పార్కు వద్ద గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులను శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు విఠల్ యాదవ్, మేకల ముత్యం రెడ్డి, కట్ట బుచ్చన్న గౌడ్, సుగుణాకర్, ఇంద్రానగర్ శేఖర్, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.